# చిలకలూరిపేట పురపాలక సంఘం

శ్రీ పి.వి.రామలింగేశ్వర్, M.B.A, M.Phil, (L.L.B)
కమీషనరు,
చిలకలూరిపేట పురపాలక సంఘం
చిలకలూరిపేట.

శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్,
గుంటూరు.

ఆర్.ఓ.సి. నెం.2145/2010/ఎ1, తేది: 14.08.2010.

అర్యా,

విషయము:- పశువుల సంత - చిలకలూరిపేట పురపాలక సంఘం - 1వ వార్డు డోర్ నెం.1-845, యస్.ఆర్.టి రోడ్, చిలకలూరిపేట నందు శ్రీ మల్లెల సత్యనారాయణ, తండ్రి బుచ్చయ్య గారిచే నిర్వహించబడుచున్న పశువుల సంతను - నిలుపుదల చేయుట - రిపోర్టు దాఖలు పరచడమైనది.

సూచిక:-
1) ఆర్.ఓ.సి.నెం.2145/2010/ఎ1, ది.02.08.2010 తేది గల ఈ కార్యాలయపు నోటీసు.
2) ఆర్.ఓ.సి.నెం.2145/2010/ఎ1, ది.11.08.2010న గల ఈ కార్యాలయపు ఎండార్సుమెంటు.
3) ఆర్.ఓ.సి. నెం.2916/2010/హెచ్6, తేది.13.08.2010 గల శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు వారి వుత్తర్వులు.
4) ఆర్.ఓ.సి.నెం.2145/2010/ఎ1, తేది.13.08.2010 తేది గల ఈ కార్యాలయపు ఉత్తర్వులు.

* * * * *

పై నుదహరించిన సూచిక (3) నందలి, శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు వారి వుత్తర్వులు అమలు పరచుటలో భాగముగా చిలకలూరిపేట పురపాలక సంఘము. 1వ వార్డు, డోర్ నెం.1-845, నర్సరావుపేట రోడ్డు నందు శ్రీ మల్లెల సత్యనారాయణ, తండ్రి బుచ్చయ్య గారిచే నిర్వహించబడుచున్న పశువుల సంతకు ది.14.08.2010 ఉదయం గం.9.27లకు వెళ్ళగా, సదరు ప్రాంతములో ప్రస్తుతం ఏ విధమైన పశువుల సంత నిర్వహించబడుట లేదు. మరియు సదరు సంతను "అనివార్య కారణము వలన (నిలుపుదల) అపు చేయుడమైనది" అని బోర్డు పెట్టియున్నారు. మరియు సదరు ప్రాంతములో ఏ విధమైన పశువుల క్రయ-విక్రయాలు జరుపుట లేదు. సదరు పశువుల సంత ప్రాంతములో వున్న గదికి తాళం వేసియున్నది.

.............2...

అందుపై ఈ కార్యాలయం ఆర్.ఓ.సి నెం.2145/2010/ఎ1, తేది.13.08.2010 తేది గల నోటీసు, అక్కడ సదరు పశువుల సంత ఇన్‌చార్జి అయిన శ్రీ జె.సుబ్బారావు గారికి అందజేయడమైనది.

అంతేకాక రెవిన్యూ అండ్ పురపాలక సిబ్బంది, పోలీసు సహకారంతో సంతను ది.14.08.2010న మూసివేస్తూ, సదరు సంతకు వచ్చు పశువులను అగ్రికల్చర్ మార్కెట్ యార్డు-1కు వెళ్ళవలసినదిగా కోరుచూ నోటీసు బోర్డును సదరు సంత ప్రవేశ ద్వారం నందు వుంచి, తిరిగి ఎట్టి పరిస్థితుల్లో సంతను తెరవరాదని నిర్వాహకులకు తెలియజేసియున్నాము.

సదరు విషయము తదుపరి చర్య నిమిత్తము రిపోర్టు సమర్పించడమైనది.

జతపరచడమైనది:
1) ది.14.08.10 తేదిన సదరు పశువుల సంత ప్రాంతములో తీయబడిన ఫోటోలు.

కమీషనరు,
చిలకలూరిపేట పురపాలక సంఘం.
14/8/10

నకలు:- శ్రీయుత రీజియనల్ డిప్యూటీ డైరెక్టర్, మార్కెటింగ్, గుంటూరు వారికి సమాచార నిమిత్తము.
నకలు:- శ్రీయుత రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, నర్సరావుపేట వారికి సమాచార నిమిత్తము.
నకలు:- శ్రీయుత తహశీల్దార్, చిలకలూరిపేట వారికి సమాచార నిమిత్తము.
నకలు:- శ్రీయుత సెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, చిలకలూరిపేట వారికి సమాచార నిమిత్తము.